


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
మార్చి 4, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

## హామీ ప్రకారం గ్యారంటీల అమలు



రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదు

అలాంటి పార్టీ నాయకులు మాపై విమర్శలు చేయడం విడ్డూరం

2లో

## కాంగ్రెస్ దోఖేబాజ్ పార్టీ



నిబంధనల పేరుతో ఆరు గ్యారంటీలకు కోత

మోదీలేని భారత్‌ను ఊహించుకోలేం: బండి సంజయ్

2లో

## వరుసగా రెండోసారి పాకిస్థాన్ ప్రధానిగా ఎన్నికైన షెహబాజ్ షరీఫ్



2లో

## జాతీయ రాజకీయాల్లో

# తెలుగు వారేరీ?

గతంలో సంజీవరెడ్డి, పీవీ, ఎన్టీఆర్ జాతీయ రాజకీయాలను శాసించారు

జైపాల్‌రెడ్డి, వెంకయ్యనాయుడు కొంత నిలబెట్టారు

ఇప్పుడు తెలుగువారి అంశాల గురించి ఢిల్లీలో మాట్లాడేందుకు ఎవరూ కనిపించని స్థితి

గవర్నర్‌పేట్ టు గవర్నర్స్ హౌస్ పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి




హైదరాబాద్ (వార్త మిర్రర్): జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర కాల క్రమంగా తగ్గుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. 'గతంలో సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ జాతీయ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగారు. వారి తరువాత జైపాల్‌రెడ్డి, వెంకయ్య నాయుడు ఆ స్థాయిని కొంతవరకు నిలబెట్టారు. కానీ ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర కనిపించడం లేదు. ఫుల్‌టైం బిజినెస్‌లు చేసేవాళ్లు రాజకీయాల్లోకి పార్ట్‌టైంగా రావడమే ఇందుకు కారణం కావొచ్చు. ఇది మన మనుగడకు, గుర్తింపునకు మంచి పరిణామం కాదు'అని సీఎం పేర్కొన్నారు. మాజీ డీజీపీ, తమిళనాడు మాజీ గవర్నర్ పీఎస్ రామ్మోహన్‌రావు రచించిన 'గవర్నర్‌పేట్ టు గవర్నర్స్ హౌస్'పుస్తకావిష్కరణ ఆదివారం సాయంత్రం ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఢిల్లీలో తెలుగువారి అంశాల గురించి పార్లమెంటరీ వ్యవస్థలో మాట్లాడేందుకు, విజ్ఞప్తి చేసేందుకు ఎవరూ కనపించని పరిస్థితి నెలకొందన్నారు. 'జాతీయ స్థాయిలో హిందీ తర్వాత అత్యధికంగా మాట్లాడే భాష తెలుగు. జాతీయ స్థాయిలో మన భాష రెండో స్థానంలో ఉన్నట్లుగానే దేశ పరిపాలనలో, నిర్ణయాల్లో మన పాత్ర ఉండాలి. గతంలో ప్రధాని పదవి ఉత్తరాది వారికి ఇస్తే రాష్ట్రపతి దక్షిణాది నుంచి అయ్యేవారు. ఇక్కడి వారు ప్రధాని అయితే ఉత్తరాది నేతకు రాష్ట్రపతి అవకాశం దక్కింది. అలాగే కేంద్ర కేబినేట్‌లోనూ గతంలో కనీసం ముగ్గురు కీలక మంత్రులు దక్షిణాది రాష్ట్రాల నుంచి ఉండేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. కేంద్ర కేబినెట్‌లో మనవాళ్లను వెతికి చూసుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. దీనికి కారణాలు విశ్లేషించి ఏం చర్యలు తీసుకోవాలన్నది అనుభవజ్ఞులైన రిటైర్డ్ అధికారులు రాజకీయాలకు అతీతంగా

(మిగతా 2వ పేజీలో)



## కరీంనగర్‌లో కదనభేరి

పార్లమెంట్ సమరానికి బీఆర్ఎస్ రెడీ..12న భారీ సభ

ఎస్ఆర్ఆర్ గ్రౌండ్ నుంచే ప్రచారానికి శ్రీకారం

ఇక బస్సుయాత్ర.. నియోజకవర్గాల్లో రోడ్‌షోలు

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్-బీజేపీ మధ్యే పోటీ

ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేతలతో భేటీలో కేసీఆర్

హైదరాబాద్, మార్చి 3 (వార్త మిర్రర్) : లోక్‌సభ ఎన్నికలకు బీఆర్ఎస్ సర్వసన్నద్ధమవుతున్నది. తొలినుంచి అచ్చొచ్చిన, సెంటిమెంట్‌గా భావించే కరీంనగర్ ఎస్ఆర్ఆర్ గ్రౌండ్ నుంచే కదనభేరి మోగించాలని నిర్ణయించింది. ఆ తరువాత వరుసగా లోక్‌సభ నియోజకవర్గాల్లో పర్యటించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. గతానికి భిన్నంగా ఈసారి పార్లమెంటు నియోజకవర్గాల్లో మండలస్థాయి వరకు ప్రచారం సాగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బస్సుయాత్రలు, రోడ్‌షోల ద్వారా ప్రజలను మరింత దగ్గరగా

(మిగతా 2వ పేజీలో)

## టికెట్ ఇవ్వకుంటే నా దారి నాదే..

బీజేపీ అధిష్ఠానానికి సోయం బాపూరావు అల్టిమేటం



2లో



## ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకూ సంక్షేమం

ఒకటో తేదీనే ఉద్యోగులకు వేతనాల చెల్లింపు ఓ చరిత్ర: డిప్యూటీ సీఎం భట్టి

ఎర్రుపాలెం (వార్త మిర్రర్): ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం భీమవరంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఈనెల ఒకటో తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు అందించామని, రాష్ట్రంలోని 3.65 లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులకు, 2.85 లక్షల మంది పెన్షన్‌దారులకు వారి ఖాతాల్లో జమ చేశామని వివరించారు. 2019 ఆగస్టు నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలు ఇచ్చిన

(మిగతా 2వ పేజీలో)



2లో

## బీజేపీకి రూ.2000 విరాళంగా ఇచ్చిన ప్రధాని మోదీ

త్వరలో ఎన్నికలు.. విరాళాలకు పిలుపునిచ్చిన ప్రధాని మోదీ

వికసిత్ భారత్ కోసం తాను విరాళం ఇచ్చానని వెల్లడి

ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని విజ్ఞప్తి

# శ్రీ రామకృష్ణ పరమహంస విగ్రహాలను ప్రతిష్ఠించడం దైవప్రేరణ

## రమణానంద మహర్షి










చౌటుప్పల్, వార్త మిర్రర్ : "శ్రీ రామకృష్ణ పరమహంస 16 మంది ప్రధాన శిష్యుల విగ్రహ ప్రతిష్ఠ చేయాలని సంకల్పించడం దైవప్రేరణయేనని సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి అన్నారు ఈ రోజు 45 శివలింగాలకు భక్తులచే, 35 విగ్రహా మూర్తులకు మహర్షి చే 36 ద్రవ్యాలను సమర్పించి యంత్ర ప్రతిష్ఠ జరిగినది. విగ్రహాల శాంతికై, భక్తులకు అనుగ్రహ ప్రాప్తికై మహర్షి హవనం చేశారు. శ్రీ రామకృష్ణపరమహంస వారు మహా సిద్ధగురు, అవధూత స్వరూపులు, కాళికామాతతో నేరుగా మాట్లాడిన మహా తాంత్రిక యోగీశ్వరుడు, వివాహితుడైన అస?లిత బ్రహ్మచారి యైన శ్రీ రామకృష్ణ పరమహంస విగ్రహంతో పాటు గురువైన తోతాపురి విగ్రహం, భార్యా మణియైన శ్రీ శారదామాత విగ్రహం ప్రతిష్ఠిస్తున్నారు. అంతేగాక పరమహంస వారి ప్రధాన శిష్యులైన 16 మందిలో 5 గురు శ్రీ స్వామి వివేకానంద, శ్రీ స్వామి బ్రహ్మానంద, శ్రీ స్వామి శివానంద, శ్రీ స్వామి ప్రేమానంద, శ్రీ స్వామి నిరంజనానంద 4 అడుగుల విగ్రహాలను ప్రతిష్ఠించడం భారతదేశ చరిత్రలో ఇదే మొదటిసారి. ఇంతవరకు ఎవరూ ప్రతిష్ఠించలేదు. మిగాతా 11 మంది శిష్యుల విగ్రహాలను కూడా వచ్చే సం?ము సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి ప్రతిష్ఠించాలని సంకల్పించారు. భక్తులకు రుచికరమైన పదార్థాలతో భోజనం తయారు చేయించి వితరణ చేశారు. సంతృప్తిగా భక్తులు ప్రతిష్ఠలలో పాల్గొని ఆనందించారు.

# నేరటోనిగూడెంలో మొదటి ప్రభుత్వ ఉద్యోగం పొందిన నేరటి సాహితి

### భర్త ప్రోత్సాహంతో ఉద్యోగం కొట్టిన సాహితి

### చిన్ననాటి నుండే చదువులో ప్రతిభ

### అభినందనలు తెలిపిన సింగారం గ్రామస్థులు



మునుగోడు (వార్త మిర్రర్)చిన్ననాటి నుండి ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని లక్ష్యం.భర్త ప్రోత్సాహంతో కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తు లెక్చరర్ ఉద్యోగం సాధించింది నేరటి సాహితి..నల్గొండ జిల్లా మునుగోడు మండలంలోని సింగారం గ్రామపంచాయతీ పరిధిలో నేరటోని గూడెం గ్రామానికి చెందిన నేరటి సాహితి భర్త నేరటి స్వామి..ప్రాథమిక ,ఇంటర్ విద్య నల్గొండలో పూర్తి చేసింది. ఇంటర్ పూర్తి కాగానే తల్లిదండ్రులు స్వామితో సాహితికి వివాహం చేశారు..హైదరాబాద్ లో స్వామి ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తు భార్యను చదివించారు. భర్త ప్రోత్సాహంతో సాహితి డిగ్రీ, పీజీ, బీఈడీ పూర్తి చేసింది.వీరికి ఇద్దరు కుమారులు.ఈ క్రమంలో గురుకుల నోటిఫికేషన్లలో భాగంగా నిర్వహించిన వేరువేరు



పోటీ పరీక్షలకు ఆమె హాజరైంది.వెలువడిన ఫలితాల్లో బీసీ గురుకులం జూనియర్ లెక్చరర్ గా (ఫిజిక్స్) ఉద్యోగం సాధించింది. దీనితో పాటు గ్రూపు 4 లో 5 వేల ర్యాంక్, టిజిటి( మ్యాథ్స్) లో క్వాలిఫై అయింది. అందులో కూడా ప్రభుత్వ ఉద్యోగం తనకే అంటుంది సాహితి. కృషి పట్టుదల ఉంటే లక్ష్యాన్ని సాధించవచ్చు నిరూపించిన సాహితీ, యువతకు ఆదర్శమని చెప్పుకోవచ్చు..సాహితి ఉద్యోగం పొందడంతో కుటుంబసభ్యులు ,బంధువులు,సింగారం గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**నెరటోనీగుండెలో సాహితీకే మొదటి ప్రభుత్వ ఉద్యోగం**

నేరటోనీగూడెంలో సుమారు 180 మంది జనాభా కలిగివుంటారు.ఇంటర్ డిగ్రీ 20 మంది వరకు పూర్తి చేశారు..కష్టపడి మొట్టమొదటి ప్రభుత్వ ఉద్యోగం గ్రామానికి తెచ్చిపెట్టింది సాహితీ...

**భర్త ప్రోత్సాహంతో ఉద్యోగం సంపాదించా...సాహితి**

నాకు చదువుపై వున్న శ్రద్ధతో వివాహమైన తర్వాత నా భర్త ప్రోత్సాహిస్తు చదివించారు. పోటీ పరీక్షలకు ఇంటిదగ్గర ప్రిపేర్ అవుతు ఉద్యోగం పొందాను.చాన అందంగా వుంది.

**నిరంతరం కష్టపడేది...సాహితి భర్త స్వామి**

కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ ,పిల్లల ఆలనా పాలనా చూస్తూ పోటీ పరీక్షలకు నిరంతరం చదువుతూనే కష్టపడింది.ఒకే సారి రెండు ఉద్యోగాలకు ఎంపిక కావడం మా అదృష్టం,సాహితి మా ఇంటి కళ నెరవేర్చడం మాకు ఎంతో ఆనందం.

**యువతకు ఆదర్శంగా నిలిచిన సాహితి**

ఒకటే దఫాలో రెండు ఉద్యోగాలు సాధించి నేటి యువతకు నేరటి సాహితి ఆదర్శంగా నిలిచిన సాహితి ని సింగారం గ్రామస్థులు ప్రశంసిస్తున్నారు.....

"పట్టుదలతో చదివితే ఏ ఉద్యోగం అయినా సాధించడం సాధ్యమని , నిరుత్సాహపడకుండా సన్నదమవ్వమని నిరుద్యోగులకు,యువకులకు సాహితి సూచిస్తున్నారు."

# మంత్రిగా ఉన్నప్పుడు మేడిగడ్డ గుర్తుకు రాలేదా కేటీఆర్

### మేడిగడ్డ సాక్షిగా ప్రజలను క్షమాపణ కోరుతే బాగుండేది

### టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి-ఐలయ్య యాదవ్



సంస్థాన్ నారాయణపూర్, మార్చ్ 3( వార్త మిర్రర్ ): కాళేశ్వరం పేరుతో వేల కోట్లు దోచుకున్న కేసీఆర్ ప్రభుత్వం, కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగిపోవడానికి కెసిఆర్ ప్రభుత్వ వైపల్యాన్ని బిఆర్ఎస్ నేతలు ఒప్పుకొని మేడిగడ్డ సాక్షిగా మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు ప్రజలను క్షమాపణ కోరితే బాగుండేదని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్. మాజీ ఇరిగేషన్ మంత్రి హరీష్ రావు బిఆర్ఎస్ నాయకుల మేడిగడ్డ ప్రాజెక్ట్ పర్యటన చూస్తే.... హత్య చేసి హంతకుడే పరామర్శకు వెళ్ళినట్టుగా ఉందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్లు ఖర్చుపెట్టి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసి సక్రమమైన పద్ధతిలో ప్రాజెక్టు నిర్మాణం చేయకుండా నాసిరకంగా పనులు చేసి వేల కోట్లు కమిషన్లు దండుకున్నరని ఆరోపించారు.ప్రజల సొమ్మును దోచుకుని ప్రాజెక్టు కుంగిపోవడానికి కారణమైన కెసిఆర్ కుటుంబమే ప్రాజెక్టులు సందర్శించడం సుద్దపూస లాగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మేడిగడ్డ లో కుంగిన ప్రాజెక్ట్ చూసిన కేటీఆర్ హరీష్ లు జరిగిన తప్పిదాలను వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించి ప్రాజెక్ట్ కుంగిపోవడానికి బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణం అని తప్పుఒప్పుకొని ప్రజలకు బహిరంగ క్షమాపణ కోరి... ప్రాజెక్ట్ మరమ్మత్తులకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తే ప్రజలు కొంత విశ్వసించే వారిని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్ష కోట్లు ఖర్చుపెట్టి నిర్మాణం చేసి ప్రారంభించిన కొన్ని రోజులకే ప్రాజెక్టు కృంగిపోతే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు మంత్రిగా అప్పుడు కేటిఆర్ హరీష్ రావు ఎందుకు సందర్శించలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు మంత్రివర్గం ఎమ్మెల్యేలు కుంగిపోయిన ప్రాజెక్టును పరిశీలించడానికి వెళ్లి తే వారిని మేడిగడ్డ లో ఏముంది బొందల గడ్డ.. తోకమట్ట చూస్తందుకు పోతున్నారా అంటూ మాజీ సీఎం కెసిఆర్ హేళన చేసారని ఇప్పుడు కేటీఆర్ హరీష్ రావు బిఆర్ఎస్ నేతలు బొందల గడ్డలో తోకమట్ట చూడడానికి పోయినారా అని ప్రశ్నించారు. డిండి ఎత్తిపోతల పథకం ఎస్ ఎల్ బి సి. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు తో పాటు రాష్ట్రంలో ఉన్నటువంటి ఇతర ప్రాజెక్టులను విస్మరించి రాష్ట్ర సంపదను ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుకే లక్ష కోట్లు ఖర్చుపెట్టి అవినీతి అక్రమాలకు పాల్పడి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల సమయంలో కెసిఆర్ చేసే డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితి లేరని అన్నారు రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూలిపోవడానికి అనేక కారణాలతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోవడం కూడా ఒక కారణం కాబట్టి ప్రజలు మీరు చెప్పేమాయ మాటలు నమ్మే పరిస్థితి లేరని అన్నారు. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు ఏర్పుల సుదర్శన్, మండల నాయకులు అవ్వారి సుబ్బారావు, ముత్యాల విజయ్ కుమార్, కొలను వేణుగోపాల్ రెడ్డి, వలిగొండ మాధవ్, భగవంతు,పగిళ్ళ రవీందర్, నరసింహ తదితరులు ఉన్నారు.

## కారు బైక్ ఢీ.. యువకునికి తీవ్రగాయాలు



శంకర్‌పల్లి: మార్చి 03: (వార్త మిర్రర్ న్యూస్): కారు బైక్ ఢీకొని యువకునికి తీవ్ర గాయాలు అయిన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి జరిగింది. ఎస్సై సంతోష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ పరిధి రైల్వే స్టేషన్ సమీపాన గల హనుమాన్ టెంపుల్ ముందు రోడ్డుపై పార్కు చేసిన కారును మూడవ వార్డుకు చెందిన సాయి (20) బైక్ తో ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని అంబులెన్స్ లో మెగా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. హనుమాన్ టెంపుల్ ముందు, చిన్న శంకర్‌పల్లి వైపు వెళ్లే మూలమలుపు వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు.



## ట్రేడింగ్ శ్రేణి విస్తృతం

యూఎస్, జపాన్, జర్మనీ తదితర ప్రధాన మార్కెట్లు ఏ రోజుకారోజు కొత్త రికార్డుల్ని నెలకొల్పుతున్న నేపథ్యంలో భారత్ సూచీలు సైతం ఆల్‌టైమ్ హైకి చేరాయి. శనివారంతో సహా ఆరు రోజుల ట్రేడింగ్ వారంలో నిఫ్టీ 22,410 పాయింట్ల గరిష్ఠస్థాయిని తాకిన తర్వాత చివరకు వారం మొత్తమీద 165 పాయింట్ల లాభంతో 22,378 పాయింట్ల వద్ద నిలిచింది. కొత్త గరిష్ఠాలకు చేరినప్పటికీ మార్కెట్ పరుగు తీసేంతటి పటిష్ఠత వీక్లీ చార్టుల్లో కన్పించడం లేదని, ప్రస్తుత లేదా అధికస్థాయిలో కన్సాలిడేట్ కావచ్చని ఈక్విటీరీసెర్చ్.ఆసియా వ్యవస్థాపకుడు మిలన్ వైష్ణవ్ విశ్లేషించారు. కాకపోతే ఈ వారం ట్రేడింగ్ శ్రేణి మరికొంత విస్తృతం అవుతుందని, వోలటాలిటీ పెరుగుతుందన్నారు.

**తొలి అవరోధం 22,400**

ఈ వారం నిఫ్టీకి సమీపంలోని 22,400 పాయింట్ల స్థాయి తొలుత అవరోధం కల్గించవచ్చని, ఈ స్థాయిని బలంగా దాటితే 22,650 పాయింట్ల వరకూ పెరగవచ్చని వైష్ణవ్ అంచనా వేశారు. దిగువస్థాయిలో 22,050, 21,850 స్థాయిలు మద్దతుగా నిలుస్తాయన్నారు. 22,200, 22,300 స్ట్రైక్స్ నుంచి కాల్ రైటర్లు వారి పొజిషన్లను అన్‌వైండ్ చేయడం ప్రారంభించినందున, ఈ వారం నిఫ్టీ 22,500 పాయింట్లకు చేరవచ్చని యాక్సిస్ సెక్యూరిటీస్ రీసెర్చ్ హెడ్ రాజేశ్ పాల్వియా తెలిపారు. 22,200 పాయింట్ల స్థాయి స్వల్పకాలికంగా మద్దతు ఇస్తుందన్నారు. ఈ వారం నిఫ్టీ 22,500 పాయింట్లను, అందకంటే అధికస్థాయిల్ని అందుకోవచ్చని అంచనా వేస్తున్నట్టు ఎలిమెంట్స్ ప్లాట్‌ఫామ్స్ చైర్మన్ అజయ్ బగ్గా తెలిపారు.

## బీఎస్ఎన్ఎల్ తెలంగాణ సర్కిల్ సీజీఎంగా నిర్మల్



హైదరాబాద్, మార్చి 2: ప్రభుత్వ రంగ టెలికం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) తెలంగాణ టెలికం సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం)గా నిర్మల్ పీజీ బాధ్యతలు చేపట్టారు. శుక్రవారమే ఆయన ఈ కొత్త హోదాలోకి వచ్చినట్టు శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో బీఎస్ఎన్ఎల్ తెలియజేసింది. కాగా, నిర్మల్.. 1991 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ టెలికం సర్వీస్ (ఐటీఎస్) అధికారి. టెలీకమ్యూనికేషన్స్ రంగంలో వివిధ హోదాల్లో దేశవ్యాప్తంగా 29 ఏండ్లకుపైగా పనిచేసిన అనుభవం ఈయనకు ఉన్నది. ఇంతకుముందు బీఎస్ఎన్ఎల్ కేరళ టెలికం సర్కిల్‌లో నిర్మల్ పనిచేశారు.

## ట్యాంక్ బండ్ పై చిట్యాల ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేస్తామన్న రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

### దేశ రాజధానిలో ఐలమ్మ శకటం ప్రదర్శన

### రేవంత్ రెడ్డి నోట తెలంగాణ తల్లిగా ఐలమ్మ

హైదరాబాద్, మార్చ్ 3 (వార్త మిర్రర్ ):
తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి గత 6 సం??లుగా ఎన్నో ప్రెస్ మీట్స్ లో ,పాలక ప్రతిపక్షాలకు మెమోరండాల ద్వారా బైక్ ర్యాలీలు ,ర్యాలీల ద్వారా హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలపై వీరోచిత పోరాటం చేసి లక్షల ఎకరాలు పంచిపెట్టిన గొప్ప దయామయురాలి విగ్రహం ఏర్పాటు చేసి బహుజనుల ఐక్యతను చాటాలని కోరడం జరిగింది. గత ప్రభుత్వాలు గుర్తించకపోయిన నేడు కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి ప్రకటించడం యావత్ రజక కులస్తుల తరపున, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కమిటీ తరపున హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.అంతేకాకుండా దేశ రాజధానిలో తెలంగాణ రాష్ట్రం తరపున గణతంత్ర దినోత్సవం రోజున చిట్యాల ఐలమ్మ శకటం ప్రదర్శన ,ఊహ బొమ్మను తెలంగాణ తల్లిగా కాకుండా ఉద్యమం చేసిన చిట్యాల ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలని స్వయంగా ముఖ్యమంత్రి నోట రావడం సంతోషకరం.అదేవిధంగా జనగామ జిల్లాకు చిట్యాల ఐలమ్మ పేరు పెట్టాలని ముఖ్యమంత్రివిజ్ఞప్తి చేస్తున్నాం.

## భువనగిరి ఎంపీ సీటు గెలిపించి మోడీ జీకి గిఫ్టుగా ఇస్తాం

### బూర నర్సయ్య గౌడ్ ని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

### బీజేవైఎం యాదాద్రి జిల్లా అధికార ప్రతినిధి సుర్వి రాజు గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి
భువనగిరి ఎంపీ గా బుర నర్సయ్య గౌడ్ ని గెలిపించి మోడీజీకి గిఫ్టుగా ఇవ్వాలని బిజెపి నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సుర్వి రాజు గౌడ్ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అన్ని రంగాలు అభివృద్ధి చెందాయని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మళ్లీ మోదీ ప్రభుత్వం ఏర్పడబోతుందన్నారు బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కనుమరుగు అయ్యే పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని పార్టీ అని, కాంగ్రెస్ ని దేశ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు అయోధ్య రాములవారి ఆలయం నిర్మించిన ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతగా దేశ ప్రజలందరూ పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కమలం గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధి సురవి రాజు గౌడ్



## పోలియో మహమ్మారి శాశ్వత నిర్మూలనకు ప్రభుత్వం కృషి

నడిగూడెం, మార్చి,03(వార్త మిర్రర్) పోలియో మహమ్మారి శాశ్వత నిర్మూలనకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని నడిగూడెం ఎంపీటీసీ గుండు శ్రీను అన్నారు.ఆదివారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు.మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పసి పిల్లల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దున్న శ్రీను,పబ్బు వెంకటేష్,ఏఎన్ఎం లు మహేశ్వరి రాధా,అంగన్వాడీ టీచర్లు స్వర్ణ కుమారి,సవిత,ఆశా కార్యకర్తలు సైదమ్మ,లక్ష్మి,సునీత,శ్రీలక్ష్మి ఆయా గ్రామాల్లో అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



## నిండు జీవితానికి రెండు చుక్కలు

### పల్స్ పోలియోను ప్రారంభించిన మహిళా శిశు సంక్షేమ

### శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్, జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి

చింతపల్లి, వార్త మిర్రర్ మార్చి 3 నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించి పోలియో పై విజయం సాధించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ చింతపల్లి జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు.చింతపల్లి మండల కేంద్రంలోని పల్లె దవాఖానాలో, గొడుకొండ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల వైద్యాధికారులు నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారులకు పల్స్ పోలియో వేసి మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో అవసరం అన్నారు.పుట్టిన రోజు నుండి 0-5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు చేయించి వారి బంగారు భవిష్యత్తుకు బాసటగా నిలవాలని ఆమె అన్నారు.బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం పోలియో చుక్కలు అని ఆమె అన్నారు.పిల్లలకి వచ్చే పోలియో వ్యాధికి పూర్తిగా టీకాలు వేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సిఫార్సు చేసిందన్నారు.ఈ రెండు టీకాలు ప్రపంచంలోని చాలా ప్రాంతాలలోని పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాయని ఆమె అన్నారు.పోలియో టీకా,చిన్నారుల్లో వచ్చే పోలియో వ్యాధి నివారణకు ఉపయోగించే టీకా ఇది క్రియారహిత ఇంజెక్షన్ (ఐపివి)గా,నోటి టీకా (ఓపివి)గా రెండు రకాలుగా ఉపయోగించ బడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.పి.పి కొండూరు భవాని,బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాదేపల్లి నిరంజన్,సిమర్ల శ్రీను యాదవ్,డాక్టర్లు శ్రీదేవి,వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 03 : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని ప్రారంభించారు.ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.అనంతరం ఆస్పత్రిలో వైద్యులకు సమావేశం గది కావాలని కోరగా ఆస్పత్రి ఆవరణలో భూమి పరిశీలించి నిర్మాణం చేయడానికి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.ఒక నెల జీతంలో నుండి ఆస్పత్రిలో వాటర్ ప్లాంట్ ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పుట్టిన ప్రతీ బిడ్డ నుండి ఐదు ఏళ్ల వరకు ఈ పోలియో చుక్కలు వేయడం వల్ల శరీర,దారుఢ్యం పెరుగుతందని,ఈ పోలియో చుక్కలు పోలియో వ్యాధిని నివారిస్తుందన్నారు.పోలియో మహమ్మరి వల్ల అనేక కుటుంబాలు అంగవైఖ్యలనికి గురికావడం చాలా బాధాకరమన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగన్వాడిల ద్వారా తల్లి,బిడ్డలకు పౌష్టిక ఆహారం అందిస్తున్నారని తెలిపారు. ఆస్పత్రిలో ఉన్న విద్యుత్ సమస్య ను కూడా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తారని తెలిపారు.





## సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన ఎంపీటీసీ2 నర్రి పావని- నరసింహ

సంస్థాన్ నారాయణపూర్, మార్చ్ 3( వార్త మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలం సర్వేల్ గ్రామ పరిధి లోని మర్రిగూడెం 11వ వార్డులో ఎంపీటీసీ2 నర్రి పావని- నరసింహ ఆధ్వర్యంలో సిసి రోడ్లుల పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్రి నరసింహ, మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి,గుజ్జ కో-ఆపరేటివ్ డైరెక్టర్ గుత్త శ్రీధర్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల్ల జంగయ్య,కట్టెల మల్లేష్,గుత్తా సీతారాం రెడ్డి,గుత్తా మాధవ రెడ్డి,ఎల్లంకి నరసింహ, గడ్డమీది రాజు, ఎల్లంకి శంకర్,ఎల్లంకి భాగ్యమ్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు...




## ప్రియాంక పాఠశాలలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మార్చి 3 ఇబ్రహీంపట్నం ప్రియాంక ఉన్నతపాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 9,10 విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వారి స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం నీళ్ల చెన్నయ్య గౌడ్, భాను బాబు గౌడ్ మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. గొప్ప చదువులు చదివి ఉన్నత స్థానానికి చేరుకొని దేశ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. స్కూలు యాజమాన్యాన్ని శాలువాలతో సత్కరించి, మెమెంటోలు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## నిండు జీవితానికి రెండు చుక్కలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 03 :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో ఆదివారం రోజున గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆశ కార్యకర్త, అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి పల్స్ పోలియో కేంద్రాన్ని ఏర్పాటు చేసి సున్న నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసినారు.ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, గ్రామ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



## వర్టూర్ లో గట్టికోప్పుల జాహంగీర్ కుమారుడి రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 03 :
యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూర్ మండలం వర్టూర్ గ్రామంలో గట్టీకోప్పుల జాహంగిర్ కుమారుడు మనోజ్, అఖిలల వివాహ రిసెప్షన్ వేడుకకు ఆత్మీయులు, స్థానిక నాయకులతో కలిసి హజరై , నూతన వధూవరూలను అశిర్వాదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్.



## ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో పల్స్ పోలియో చుక్కలు వేసి ప్రారంభించిన ఎంపిపి మరియు జడ్పీటీసీ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 03 :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా ఆదివారం రోజున గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి పల్స్ పోలియో కేంద్రం వద్దకి ముఖ్య అతిథిగా తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్, జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా ప్రారంభించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు సున్న వయస్సు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా వారి తల్లిదండ్రులు వేయించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కొడిత్యాల నరెందర్ గుప్తా,డాక్టర్ విలియం కేరి, ఎస్ హెచ్ ఓ కరుణాకర్, మంచి పరిసరాల విద్యాభివృద్ధి సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం, ఆశాలు భాగ్యమ్మ ,సరిత , వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు తమ పిల్లలకు బాధ్యతగా తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలి

### తంగళ్ళపల్లి ఎంపిటిసి కోనే శేఖర్

వార్త మిర్రర్ సిద్దిపేటజిల్లా ప్రతినిధి మార్చి 3 తల్లిదండ్రులు తమ పిల్లలకు బాధ్యతగా తప్పకుండా పోలియో చుక్కలను వేయించాలని, సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామ ఎంపీటీసీ, కోనే శేఖర్ పిలుపునిచ్చారు.ఆదివారం రోజున గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.గ్రామంలోని 5సంవత్సరాల లోపు పిల్లందరికి ఏఎన్ఎం,ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్,పోలియో బూతులలో పల్స్ పోలియో చుక్కలను వేస్తారని తెలిపారు.తల్లిదండ్రులు పిల్లలకు తప్పని సరిగా పోలియో చుక్కలను వేయించాలని, పోలియో రహిత గ్రామంగా తీర్చిదిద్దలన్నారు.గ్రామంలో పోలియో బూతులను ఏర్పాటు చేయడం జరిగిందని, తమకు దగ్గరగా ఉండే పోలియో కేంద్రంలో పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించి అంగవైకల్యము లేకుండా చూడాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చుంచు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి పిల్లి సంపత్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సిగిరి రాజమల్లు, బిజెపి నాయకులు ధ్యాగల శేఖర్, ఏఎన్ఎం.బి నీరజ, ఆశా కార్యకర్తలు:- మీర్జాపురం మమత, ఎర్రవెల్లి లక్ష్మి , యాటేల్లి స్వప్న అంగన్వాడీ టీచర్స్ ముప్పిడి దమయంతి, చెప్యాల స్వరూప,యాటేల్లి యాదమ్మ, కొత్తూరి రాణి, తదితరులు పాల్గొన్నారు.




## పోలియో చుక్కలు వేద్దాం పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 03 :యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 23వ వార్డు బోయవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం రోజున స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను వేసి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలును తల్లిదండ్రులు బాధ్యతగా కంపల్సరిగా వేయించాలని నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వామ్యం కావాలని తెలంగాణ రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను వేయించడం కోసం ప్రత్యేక కార్యచరణ చేసి ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ఎక్కువ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. భువనగిరి పట్టణ 23వ వార్డును పోలియో రహిత వార్డుగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈకార్యక్రమంలో బర్రె ఇందిరా సోనీ దర్గాయి లక్ష్మమ్మ మౌనిక పూజ కవితా మంజుల నరసమ్మ నరాల సుమన్ ఎడ్ల భరత్ ఫయాజ్ గోపిరాజు కసర బోయిన సాయి సురేష్ అంగన్వాడి టీచర్ మేడి భారతి ఆశా వర్కర్లు శోభ హేమలత పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# ఎస్ జె డబ్ల్యూ హెచ్ఆర్ సి ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం



మియాపూర్: మార్చి 03: (వార్త మిర్రర్ న్యూస్): సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఛైర్మెన్ డా. కొప్పుల విజయ్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు రంగారెడ్డి రెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం న్యూ హఫీజ్ పేటలో ఎస్ జె డబ్ల్యూ హెచ్ఆర్ సి హైదరాబాద్ ప్రెసిడెంట్ ఎండి బసీరుద్దీన్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఛైర్మెన్ ఎండి నాసీర్ ఉద్దీన్, ఎండి గౌస్ ఉద్దీన్ సిబ్బంది అందరూ కలిసి ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ ఇమ్యూనైజేషన్ డే ను పురస్కరించుకుని ఆదివారం దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం జరిగిందన్నారు. ఇందులో భాగంగా తమ హ్యూమన్ రైట్స్ జాతీయ ఛైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు మియాపూర్ పరిధిలో ఐదేళ్లలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ తో పాటు తాము కూడా ముందుండి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. హెల్త్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, లైబ్రరీలతో సహా పర్యాటక ప్రాంతాలు, బస్టాండ్లు, విమానాశ్రయంలలో ప్రత్యేక కేంద్రాలలో పల్స్ పోలియో కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు చుక్కలు వేయడం జరిగిందన్నారు. మార్చి 3న పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన పిల్లల వివరాల్ని తీసుకుని.. 4, 5 తేదీల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది పోలియో చుక్కలు వేయనున్నారని వారు తెలిపారు. ఒక్క నిమిషంలో పల్స్ పోలియో చుక్కలు వేసేస్తారు. కాబట్టి అధికారుల కోసం ఎదురుచూడకుండా.. మీ పిల్లల కోసం ఒక్క నిమిషం కేటాయిస్తే సరిపోతుంది. పిల్లలకు పోలియో చుక్కలు వేశాక.. రెండు రోజులపాటూ కొంత ఇబ్బంది పడతారు. అది చూసి తల్లిదండ్రులు టెన్షన్ పడవద్దని హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు సూచించారు. తెలుగు రాష్ట్రాల్లో పోలియో చుక్కల కార్యక్రమం చాలా విజయవంతంగా జరిగిందని సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రతినిధులు తెలిపారు.



## హైకోర్టు అడ్వకేట్ రవితేజ తండ్రి దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన బిజెపి స్టేషన్ఘన్పూర్ ఇంచార్జీ తుమ్మల మురళీధర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 03 :

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో హైకోర్టు అడ్వకేట్ రవితేజ తండ్రి దశదినకర్మలో పాల్గొన్న బిజెపి స్టేషన్ ఘన్పూర్ ఇంచార్జ్ తుమ్మల మురళీధర్ రెడ్డి,రవితేజ తండ్రి చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏనుగు జితేందర్ రెడ్డి ,ఎన్ఆర్ఐ బీమిడి తిరుమల రెడ్డి,మన్నెం మల్లారెడ్డి ,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి గుంటి సతీష్, మండల ఉపాధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## కోరటికల్ గ్రామంలో ఎలిమినేటి యాదమ్మ మృతి 6000/-ఆర్థిక సహాయం అందించిన తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 03 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కోరటికల్ గ్రామంలో మృతురాలు ఎలిమినేటి యాదమ్మ కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు దహనసంస్కారాలకు 6000/–రూపాయల ఆర్థిక సహాయం అందజేయండం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నరుకుడుబిందెల సైదులు, ఎలిమినేటి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## రేపు, ఎల్లుండి ఖమ్మంజిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం, మార్చి 3 వార్త మిర్రర్ : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈనెల 4,5వ తేదీల్లో ఖమ్మంజిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఈనెల 4వ తేదీన ఉదయం 10గంటలకు ఖమ్మం బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వరలక్ష్మి షోరూం ప్రారంభోత్సవ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. 11గంటలకు సత్తుపల్లిలోని ఎం.ఆర్ గార్డెన్స్ లో జరిగే జిల్లా, నియోజకవర్గస్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొంటారన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం రెండు గంటల నుంచి అక్కడే జరిగే సత్తుపల్లి మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశంలోనూ పాల్గొంటారని పేర్కొన్నారు. సాయంత్రం ఐదుగంటలకు వైరా నియోజకవర్గంలో జరిగే పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.ఐదవ తేదీన.... ఉదయం 10గంటలకు నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెంలో వెటర్నరీ ఆసుపత్రి నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తారన్నారు. 10.30గంటలకు తిరుమలపురంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. 10.45గంటలకు అక్కడే గృహజ్యోతి పథకాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. 11.00గంటలకు రామచంద్రపురంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. 11.30గంటలకు నేలకొండపల్లిలో గ్రంథాలయ నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. 12.00గంటలకు అక్కడే నూతనంగా నిర్మించిన మోడల్ డిగ్రీ కళాశాల భవనాన్ని ప్రారంభిస్తాని తెలిపారు. అనంతరం సాయంత్రం నాలుగుగంటలకు డోర్నకల్ నియోజకవర్గంలో జరిగే పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు. కావున ఆయా నియోజకవర్గాల్లో జరిగే కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.



## ఆరుట్లలో చిన్నారులకు పోలియోచుక్కలు వేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

వార్తమిర్రర్ మంచాల, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మార్చి 3

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో పల్స్ పోలియో సందర్భంగా ఆరుట్ల గ్రామంలోని పాత గ్రామపంచాయతీ ఆవరణలోకాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల భాష ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల నిండు జీవితానికి రెండు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, పోలియో అంతం మనందరి పంతం పోలియోను తరిమేద్దాం అందమైన ప్రపంచాన్ని నిర్మిద్దాం అని అన్నారు. పోలియో మహమ్మారిని నుండి చిన్నారులను కాపాడేందుకు ప్రభుత్వం పోలియో కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మూడేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరి పోలియో చుక్కలు వేయించాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమం మూడు రోజులపాటు కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఆరుట్ల గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడుకంబాలపల్లి బుగ్గ రాములు, సీనియర్ నాయకులు పంబల బుగ్గ రాములు,వెదిరే వెంకట్ రమణారెడ్డి, మాధగోని జంగయ్య గౌడ్ ,జోగు ఎల్లయ్య, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు



## పోలియోపై విజయం సాధించడంలో దేశానికి తోడ్పడండి బిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి హాజరై చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేశారు ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు చిన్నారులకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు తెలియజేశారు పోలియోపై విజయం సాధించడంలో దేశానికి తోడ్పడండి అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్





## పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 03 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆదివారం రోజున వివిధ వివాహ కార్యక్రమాలలో పాల్గొని నూతన వదువరులను



## పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 3

నవజాత శిశువు నుంచి ఐదేండ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు ఆది వారం రోజున జగిత్యాల జిల్లా పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. కరోనా నేపథ్యంలో పోలియో చుక్కలకు దూరమైన పిల్లలకు పకడ్బందీగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయికల్ మండలం లోని కిష్టంపేట, ఆలూరు, అల్లిపూర్, రాయికల్ పట్టణం తో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో అంగన్వాడి సిబ్బంది మరియు ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. గొల్లపల్లి మండలం లోని లక్ష్మీపూర్ గ్రామంలో అంగన్వాడి సిబ్బంది, ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ వద్ద పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంపీటీసీ గోవిందుల లావణ్య జలపతి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లీపూర్ లో ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేశ్, ఆలూర్ లో నెక్కొండ రాంరెడ్డి, కిష్టంపేట లో ఆడెపు హరికృష్ణ, మారంపల్లి గంగారం, అంగన్వాడీ టీచర్లు దివ్య, అన్నపూర్ణ ,ఆశా కార్యకర్తలు అన్నపూర్ణ లావణ్య పాల్గొన్నారు.



## మొటాకొండూర్ లో తాళ్ళపెల్లి చంద్రయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 03 :

యాదాద్రి భువనగిరి జిల్లా మొటాకొండూర్ మండల కేంద్రంలో ఆత్మీయ సోదరులు తాళ్ళపెల్లి వెంకటయ్య గౌడ్ తండ్రి తాళ్ళపెల్లి చంద్రయ్య పరమపదించటం జరిగింది. వారి మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసి, ఆయన పార్థివ దేహానికి నాయకులతో కలిసి పూలమాల వేసి నివాలర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ .వారితో పాటు మొటాకొండూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొట్ల యాదగిరి మరియు మిత్రులు పాల్గొన్నారు.



## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు జగిత్యాల డీఎస్పీ దర్యాప్తు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 3 కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన చింతకింది రామచంద్రం అనునతడు రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామ శివారున గల భూమి విషయంలో అతనికి మరియు ఇటిక్యాల కి చెందిన మాదిగ కులస్తులకు తగాదాలు ఉన్నవి. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో రామచంద్రం జేసిబి సాయంతో భూమిని చదును చేస్తుండగా, ఆపడానికి వచ్చిన వ్యక్తులను కులం పేరుతో దూషించగా నాయిని ఆంజనేయులు ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడమైనది అని రాయికల్ ఎస్సై అజయ్ తెలిపారు. ఈ కేసు దర్యాప్తు లో భాగంగా జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ ఇటిక్యాల శివారులో గల నేర స్థలానికి వెళ్లి సాక్షులను విచారించారు. అనంతరం రాయికల్ పోలీస్ స్టేషన్ ని సందర్శించి రికార్డులు తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సిబ్బందికి సూచన చేశారు.



## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి మండలం పెంచికల్ పాడ్ గ్రామంలో దుర్గామాత పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన యాదాద్రి భువనగిరి జిల్లా టిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో ప్రజలు ఐక్యమత్యంగా ఉండి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.




## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చౌటుప్పల్, మార్చి 3(వార్త మిర్రర్ ):యాద్రాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ సావన్ ఫంక్షన్ హాల్ లో పంతంగిలోని విజ్ఞాన భారతి విద్యానికేతన్ 2004–2005 సంవత్సరంలో ఏడవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనాటి పూర్వ విద్యార్థులు జి.నరేష్,ఎస్. రామకృష్ణారెడ్డి జే.వినోద్ డి.స్వప్న తదితర విద్యార్థులు తెలిపారు ఈ సమావేశానికి ఆనాటి వ్యవస్థాపకులైన చినుకని మల్లేశం , చలమంద ఉపాధ్యాయులు బి.గణేష్ , పి. శ్రీను ,పి.రామకృష్ణ రమాదేవి ,విజయలక్ష్మి , బిందు తదితరులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగాలు ఇవ్వడం జరిగింది.

# నిండు జీవితానికి రెండు చుక్కలు: గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్

శంకర్‌పల్లి: మార్చి 03: (వార్త మిర్రర్ న్యూస్): నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించాలని, అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరూ పోలియో వ్యాధి బారిన పడరని శంకర్‌పల్లి మండల గోపులారం గ్రామ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో మాజీ సర్పంచ్ పిల్లలకు పోలియో చుక్క మందు వేశారు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలు జ్వరం, జలుబు, దగ్గు వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నా కూడా వారికి చుక్కల మందు వేయించాలని సూచించారు. నాయకులు భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ, ఆశ వర్కర్ సువర్ణ, అంగన్వాడి టీచర్ సద్గుణ పాల్గొన్నారు.శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో:5 సంవత్సరాలలోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయించండి. పొలియో పై విజయం సాధించండని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం బస్టాండ్ లో కమిషనర్ పోలియో చుక్కల మందు పిల్లలకు వేశారు. ఒకటవ వార్డు సింగపురం టవర్ లో కౌన్సిలర్ సంతోష్ రాథోడ్ పిల్లలకు చుక్కల మందు వేశారు. మోకిలా గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి, ఎండిఓ వెంకయ్య గౌడ్ పిల్లలకు పోలియో చుక్కల మందు వేశారు. వారు మాట్లాడుతూ బిడ్డ అంగ వైకల్యాన్ని



ఎదుర్కొనే ఏకైక మార్గం పోలియో చుక్కలు అని పోలియో రహిత సమాజాన్ని స్థాపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ అంజన్ కుమార్, శానిటేషన్ ఇన్స్ స్పెక్టర్ అశోక్, వార్డు ఆఫీసర్లు జనార్దన్ రెడ్డి, చంద్రశేఖర్ ఉన్నారు.



## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మార్చి 3.15వ వార్డు కౌన్సిలర్ అడెపు కమల మధు పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం కోరుట్ల పట్టణం లోని హాజి పుర 15వ వార్డు కౌన్సిలర్ అడెపు కమల మధు ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పోలియో రహిత రాష్ట్రంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వపరంగా 0-5 సంవత్సరాల చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించింది. వార్డులోని బస్తీ దవాఖాన మరియు అంగన్వాడీ సెంటర్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడంతో పోలియో వ్యాధి రాకుండా ఉంటుందన్నారు. ప్రతి చిన్నారికి తల్లిదండ్రులు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఆదివారం రోజున పోలియో చుక్కలు వేయించుకొని వారికోసం ఆరోగ్య సిబ్బంది వార్డులో పర్యటించి ఇంటింటికి వచ్చి వేసుకొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తారని అన్నారు.ఎవరైనా వేసుకొని వారు ఉంటే తనకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో,అంగన్వాడీ టీచర్, ఏ లక్ష్మి, పుష్ప లత, రమ దేవి, ఆశా వర్కర్ ఏ జ్యోతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆడేపు మధు, ఎం ఎం అలీ బేగ్, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## నిండు జీవితానికి రెండు చుక్కలు చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుదాం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మార్చి 3ఎంబేరి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ 30వ వార్డు ఇంఛార్జి.పోలియో చుక్కల కార్యక్రమం లో భాగంగా 30 వ వార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభ సమయం లో 30 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పట్టణ సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజక వర్గం ఇంఛార్జి జువ్వాడి నర్సింగ రావు, కృష్ణా రావు వారి పిలుపు మేరకు పోలియో చుక్కలు కార్యక్రమం లో నిండు జీవితానికి రెండు చుక్క లు ,చిన్నారుల జీవితాల్లో వెలు గులు నింపుదాం పోలియో రహిత రాష్ట్రం తెలంగాణ ను ఉంచాలని అన్నారు. యూపీహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సురేందర్ ,పోలియో సిబ్బంది వార్డు సూపర్వైజర్ మజీద్, ఆశ వర్కర్ సాజియా, అంగన్వాడి అరుణాదేవి, ఆర్పీలు హీనా భాను రజియా, ఆయమ్మ లక్ష్మి వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## డాక్టర్ లక్ష్మీ ప్రసన్న.

నడిగూడెం, మార్చి,03(వార్త మిర్రర్)పోలియో రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, త్రిపురవరం పరిధిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమమును నడిగూడెం రత్నవరం వల్లపురం గ్రామాలలో ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన అనంతరం వారు మాట్లాడుతూ మార్చ్ 4,5 తేదీలలో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు అన్ని గ్రామాలలో ఐదు సంవత్సరాల వయసు లోపు ఉన్న చిన్నారులకు వారి ఇంటి వద్దకే వచ్చి పోలియో చుక్కలు వేస్తారని చిన్నారుల తల్లిదండ్రులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జలుబు, దగ్గు, అతిసారం, నీళ్ల విరోచనాలు, నీరసం లాంటివి ఉన్నా సరే పోలియో చుక్కలు వేసుకోవచ్చని అన్నారు. నడిగూడెంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పిటిసి బాణాల కవిత నాగరాజు, రత్నవరంలో డాక్టర్ లక్ష్మీప్రసన్న పోలియో చుక్కలు వేశారు.ఆయా గ్రామాలలో సంబంధిత ప్రత్యేక అధికారులు ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేశారు. రత్నవరంలో,నడిగూడెంలో పోలియో చుక్కల కేంద్రాలను జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కళావతి,విజయ్ కుమార్,మహేష్ , కృష్ణమూర్తి, శైలజద ,శ్రీదేవి,విజయ, కిరణ్ ,మహాలక్ష్మి, రాధా, అంగన్వాడీ టీచర్లు స్వర్ణ కుమారి,సవిత,ఆశా కార్యకర్తలు సైదమ్మ,లక్ష్మి,సునీత శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు....



## మైసయ్య మృతదేహాన్ని కి పూలమాల వేసి నివాళులు అర్పించి ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన వరికుప్పల మైసయ్య వయసు 70 సంవత్సరాలు గుండెపోటుతో మరణించారు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం వారి వెంట చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కంచర్ల వెంకటరెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ కాట%శీ% వెంకటేశం ,మాద యాదగిరి ,దూదిమెట్ల సత్తయ్య మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ ,బీరం రత్నారెడ్డి ,వలిగొండ లింగయ్య మాజీ ఉపసర్పంచ్ ఆవుల రమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు



## శాశ్వత పోలియో నిర్మూల కార్యక్రమం ప్రారంభించిన. మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి03చౌటుప్పల పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ బంగారిగడ్డ మరియు బస్ స్టాప్ ఆవరణలో ఏర్పాటు చేసిన శాశ్వత పోలియో నిర్మూలన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. అనంతరం వారి చేతుల మీదుగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగినది.పోలియో చుక్కలు వేయిద్దాంపోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం రెండు చుక్కలు వేయించండి పోలియోపై విజయం సాధించండి ఇది ఓ బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం 05.ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా పోలియోను వేయించండి.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండీ బాబా షరీఫ్, డాక్టర్ కాటం రాజు, నాయకులు చింతల సాయిలు,ఆశ వర్కర్లు, పాల్గొన్నారు..



## పెంచికల్ పాడ్ గ్రామంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన

## ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి మండలం పెంచికల్ పాడ్ గ్రామంలో దుర్గామాత పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన. ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో భక్తిశ్రద్ధలతో అమ్మవారి పండుగలు జరిపితే ప్రజలకు మంచి జరుగుతుందని గ్రామాల్లోని ప్రజలు ఐక్యమత్యంగా ఉండి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుబ్బారు బీరు మల్లయ్య. పిర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం.యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్. వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు శ్రీ దుర్గా అమ్మవారి పండుగలో పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపూర్, మార్చి 3 ( వార్త మిర్రర్ ):



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో కుమ్మరి వీధి శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 06-03-2024 బుధవారం నుండి 09-03-2024 శనివారం వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో రామలింగేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షులు చిలువేరు జంగయ్య, ప్రధాన కార్యదర్శి చిలువేరు సాయిబాబా, చిలువేరు కృష్ణయ్య, చిలువేరు ముత్యాలు, చిలువేరు నరసింహ, చిలువేరు వెంకులు, చిలువేరు బిక్షం, చిలువేరు సత్తయ్య, బొడ్డుపల్లి యాదయ్య, బొడ్డుపల్లి లోకనాథం, చిలువేరు మల్లేశం, శెట్టి శివకుమార్, చిలువేరు ప్రసాద్, చిలువేరు నరేష్, చిలువేరు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## మసీదు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం



చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మున్సిపల్ పరిధిలోని నూతనంగా నిర్మించిన మసీదు ప్రారంభ మహోత్సవానికి ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మసీదు ప్రారంభోత్సవానికి విచ్చేయడం చాలా ఆనందంగా ఉందని ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు మసీదు ప్రారంభోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేష్, గుడిపాటి లక్ష్మీ నరసింహ, జడల చిన్న మల్లయ్య,జిట్ట చంద్రకాంత్, ఎస్కే ఇబ్రహీం, కోసనం అశోక్ కుమార్, కళ్లెం నరసింహ, ఎరుపుల పరమేష్, సల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు



## స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 03 :హైదరాబాద్ రవీంద్రభారతిలో శనివారం రోజున మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 84వ జయంతి ఉత్సవాలలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రులతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు విగ్రహానికి పూలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఐటి, ఇండస్ట్రీస్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి శాలువా కప్పి మెమొంటో అందజేశారు.

## పోలియో దినం రోజు పల్స్ పోలియో కార్యక్రమం



చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపల్ పరిధిలోని పలు పోలియో సెంటర్ల వద్ద పోలియో చుక్కల కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించడం జరిగింది పోలియో దినములు పురస్కరించుకొని పోలియో చుక్కల కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించింది రెండు చుక్కలు పోలియోపై నిరంతరంగా విజయం గా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది చిట్యాల్లోని పలు సెంటర్లలో ఐదు ఏళ్ల వయసు వరకు గల ప్రతి ఒక్క చిన్నారి పోలియో బారిన పడకుండా పోలియో చుక్కల కార్యక్రమాన్ని స్థానిక ఆశా వర్కర్స్, ఏఎన్ఎం ,అంగన్వాడి, కేంద్రాన్ని చెందిన వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది చిన్నారులకు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పులు చేయవద్దు పోలియోపై విజయం సాధించడంలో దేశానికి తోడుపడండి అని స్థానిక సెంటర్లలో తెలిపి ప్రతి ఒక్క చిన్నారికి రెండు చుక్కల పోలియో అందజేయడం జరిగింది



## అలరించిన గౌతం మోడల్ స్కూల్ ఫేర్వెల్ పార్టీ

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మార్చి 3.కోరుట్ల పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ విద్యార్థుల కేరింతలు నృత్యాలతో సందడిగా మారింది. ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చక్కని ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో చదువుకోవాలని ఉపాధ్యాయులు సూచించిన విధంగా పరీక్షలకు సిద్ధమవ్వాలని ర్యాంకులతో పోటీ పడకుండా సబ్జెక్టు పరంగా నాలెడ్జ్ పెంచుకోవాలని సూచించారు. అనంతరం ఫేర్వెల్ పార్టీ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ ప్రవీణ్, అధ్యాపకులు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు 25 ఏళ్ళు కష్టపడితే 75 సంవత్సరాలు సంతోషకరమైన జీవితం అనుభవించవచ్చని, మీ బంగారు భవిష్యత్తుకు పదవ తరగతి లోని మూలాలు ఏర్పడతాయని తరగతి గదిలో పాఠశాలలో చేసిన అల్లర్లు తీపి గుర్తులుగా మిగిలిపోతాయని స్పష్టం చేశారు. విద్యార్థులు చేసిన అల్లర్లని స్వరూప రాణి మేడం పాట రూపకంగా పాడంతో విద్యార్థుల కేరింతలు కొడుతూ ఆనందంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ మోడల్ స్కూల్ పాఠశాల చైర్మన్ వెంకట నారాయణ, డైరెక్టర్ శ్రీకాంత్, డీన్ నరసింహరాజు, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలియో రహిత రాష్ట్రంగా ఉండేందుకు భాగస్వాములు కావాలి లి ఎమ్మెల్యే పి ఎల్ ఆర్

మిర్యాలగూడ, మార్చి 3:-( వార్త మిర్రర్) పోలియో వ్యాధి వ్యాపించకుండా పోలియో దినం సందర్భంగా ఆదివారం మిర్యాలగూడప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో, పలుచోట్ల ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ప్రతీ గ్రామంలో, వాడల్లో పోలిగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా నిర్మించేందుకు భాగస్వామ్యులు కావాలని అన్నారు. మున్సిపల్ వార్డులలో చైర్మన్ తిరునగర్ భార్గవ్ పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హేచ్ఓ డాక్టర్ కె.రవి, ఏరియా ఆసుపత్రి సుపరింటెండెంట్ డాక్టర్ సమరద్ శ్రీనివాస్, ఆలగడప పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ ఎస్కె మొయిద్, అర్బన్ పిహెచ్సి డాక్టర్ రామకృష్ణ, తులసిరాం, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ బ్రదర్స్ పాల్గొన్నారు. అదేవిధంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిశీలకులు బ్రిక్లిన్ పర్యవేక్షించారు. పట్టణంలోని ప్రకాష్ నగర్ పోలియో కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట డాక్టర్ నిపుణ్, హెచ్ఇఓ ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్స్ నాగమణి,



మంజులతలున్నారు. బంగారుగడ్డ జడ్పి హై స్కూల్లో జనాయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ పోలియో చుక్కలు వేశారు. ఈదులగూడెం ప్రాథమిక పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమంలో కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, జిల్లా కిసాన్ అధ్యక్షులు అంగన్వాడీ టీచర్స్ బొందు పార్వతి, ఎం లలితమ్మ, నవ్యలక్ష్మి పాల్గొన్నారు.



## పోలియో చుక్కలు పై నిరంతరంగా విజయం....నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చ్ 3... తార్నాక డివిజన్ లాలాపేట్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో చిన్నపిల్లలకు టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మోతె శోభన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ భారతదేశం పోలియోరహిత దేశం, కానీ కొన్ని దేశాల్లో పోలియో ఇప్పటికీ ఉంది మరియు మళ్లీ తిరిగి రావచ్చు, మీ పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పులు చేయవద్దు, పోలియో మోతాదును ప్రతిసారి ఇవ్వండి, పోలియో పై విజయం సాధించడంలో దేశానికి తోడ్పడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మెడికల్ ఆఫీసర్ సౌశీల్యా, మరియు తదితర వైద్య అధికారులు నాయకులు ప్రవీణ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా మచ్చ శేఖర్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 3రాయికల్ లయన్స్ క్లబ్ 2024-25 సంవత్సరం గాను అధ్యక్షులుగా మచ్చ శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాయికల్ పట్టణంలో ఆదివారం జరిగిన లయన్స్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల నరేష్,కోశాధికారిగా కట్ల నర్సయ్య, ఉపాధ్యక్షులుగా కుర్మ సుదర్శన్ రెడ్డి, కనపర్తి శ్రీనివాస్ లు ఎన్నికైనట్లు జడ్ సి కాటిపెల్లి రాంరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, లయన్స్ డిసి మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల ఆదిరెడ్డి, కోశాధికారి గంట్యాల ప్రవీణ్, ఎద్దండి దివాకర్,గంప ఆనందం, దాసరి గంగాధర్, బొమ్మకంటి నవీన్,కొయ్యేడి మహిపాల్, సుదవేణి మురళి,ఆడెపు రాంప్రసాద్,ఇందూరి గంగాధర్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం సిఐ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అశోక్ రెడ్డిని కలిసిన కాలనీ సంక్షేమ సంఘం నాయకులు జక్కిడి సంజీవరెడ్డి



ఎల్బీనగర్ ,3 ఫిబ్రవరి

వనస్థలిపురం ఇన్స్పెక్టర్ గా అశోక్ రెడ్డి నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు కాలనీ సంక్షేమ సంఘాల నాయకులతో కాలనీ సంక్షేమ సంఘం నాయకుడు జక్కిడి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సీఐ అశోక్ రెడ్డిని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పూలే బోకేను అందజేశారు. శివారు కాలనీల సమస్యల తో పాటు శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ కాలనీలకు భద్రత కల్పించాలని జక్కిడి సంజీవరెడ్డి కోరారు. రాజకీయాలకు అతీతంగా తమ కాలనీలలో ఉన్న చట్టపరమైన సమస్యలను పరిష్కారం చేసి న్యాయం వైపు నిలవాలని సంజీవరెడ్డి ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డిని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు. అశోక్ రెడ్డి ని కలసిన వారిలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు నందకిషోర్, శ్రీనివాసరెడ్డి ,శ్రీధర్ గౌడ్, సరస్వతి తదితరులు ఉన్నారు.



## పోలియో నివారణకు రెండు చుక్కలు.... యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిషోర్ యాదవ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 3... సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిషోర్ యాదవ్ లాలాపేట్ లోని హెల్త్ సెంటర్లో చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కిషోర్ యాదవ్ చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు అనంతమైన మాట్లాడుతూ ప్రభుత్వం పోలియో రహిత సమాజం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఇది ప్రజల భాగస్వామ్యంతోనే జరుగుతుందన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోతార్నాక డివిజన్ ఉపాధ్యక్షుడు రవి, దర్శన్, సుజన్ గౌడ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌశీల్య రాణి, ఏఎన్ఎం సత్యవతి, స్టాఫ్ నర్స్ గీత, ల్యాబ్ టెక్నీషియన్ దీపక్, రైల్వే డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థి మహేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

మిర్యాలగూడ, మార్చ్ 3:-( వార్త మిర్రర్) వాసవీ క్లబ్ గ్రేటర్ మిర్యాలగూడ ఆధ్వర్యములో గోళ్ల మురళి ,సునీత దంపతుల పెండ్లి రోజు సందర్భంగా వారి సహకారముతో ఆదివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో అన్నదానము ,మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమములో వాసవీ క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ రే పాల శ్రీనివాస్ , సెక్రెటరీ గుండా మల్లయ్య, కోషాధి కారి గోనుగంట్ల జనార్ధన్, ఐపీసీ మిరియాల శత్రయ్య, డిఎం పాల్, ఆర్టీసీ పీసీ జయలక్ష్మి గారు డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ లకుమరపు పాండురంగయ్య గారు, ఐపీసీ విద్యాసాగర్, ఆర్ఎస్ నీలా ఆనంద్ ,వైస్ ప్రెసిడెంట్ మంచుకోండ శ్రీనివాస్, పేరూరు రమేష్ జాయింట్ సెక్రటరీ రంగా శ్రీనివాస్, కర్నాటి శ్రీనివాస్, వెంకన్న, జడ్సి లకుమారపు రమేష్ , సముద్రాల రవి జాయింట్ సెక్రటరీ, చారుగొండ్ల వేణు ,బాహుబలి ప్రెసిడెంట్ చంద్రశేఖర్, గార్లు ఇత రా వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఓయూ నూతన కమిటి ఎన్నిక



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 3..ఉస్మానియా యూనివర్సిటీ 24 వ మహా సభలో నూతన కమిటి 23 మందితో ఎన్నుకోవడం జరిగింది. కమిటి నూతన అధ్యక్షులుగా దాసరి. రవి ( పీహెచ్డీ), కార్యదర్శిగా రవి నాయక్ ( ఎ%శీ%ఏ)లు తో పాటు ఉపాధ్యక్షులుగా అంజనేయులు, సాయి కిరణ్,శ్రీకాంత్, అజయ్, సహాయక కార్యదర్శి, జి. క్రిష్ణ ,నీహారిక, శ్రీధర్, శిరీష,ప్రశాంత్,కమిటి సభ్యులు హుస్సేన్, శ్రీను,రాజ్ కుమార్,విజయ్, అశ్విణి,సృజన,రాజు,సందీప్ పవన్ కల్యాన్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మహాసభలో 16 తీర్మానాలు ఆమోదం పొందడం జరిగింది. యూనివర్సిటీ లోని ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి, ఎన్ ఈపి రద్దు చేయాలి,ఓయూ అభివృద్ధి కోసం 1000 కోట్లు కేటయించాలని,స్టూడెంట్స్ ఎన్నికలు నిర్వహించాలని, ప్రతి పీజీ విద్యార్థులకు 8000 పిహెచ్డి విద్యార్థులకు 30 వేల ఫెలోషిప్ ఇవ్వాలని, స్టూడెంట్స్ హెల్త్ కార్డు ఇవ్వాలని, లేడీస్ హాస్టల్ లో 24 గంటల వైద్య సదుపాయం కల్పించాలి. ప్రధాన తీర్మానాలు ఆమోదం పెట్టడం జరిగింది.



## 1967 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 3

జెడ్పిహెచ్ఎస్ రాయికల్ పాఠశాలలో హెచ్ ఎస్ సి 1967 సంవత్సరంలో విద్యనభ్యసించినటువంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనము ఆదివరం డాక్టర్ పారుపెల్లి గంగారాజం యొక్క స్వగృహంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి 32 మంది విద్యార్థులకు గాను 28 మంది విద్యార్థులు హాజరైనారు. 1967 వ సంవత్సరంలో స్కూలు విద్యాభ్యాసంలో జరిగినటువంటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రతి పూర్వ విద్యార్థి, సహా మిత్రులతో ఆనందాన్ని పంచుకున్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి యొక్క గురువులను స్మరించుకున్నారు. కార్యక్రమాన్ని సరస్వతీ పూజతో ప్రారంభించి మిత్రులందరికీ ఒకరి తర్వాత ఒకరు పరిచయ కార్యక్రమాన్ని చేసుకోవడం జరిగింది. ఈ 1967 పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి డాక్టర్ పారేపల్లి గంగా రాజం ఆహ్వానించగా, జగన్ రావు, సూర్యనారాయణ, పెద్దిరెడ్డి, నారాయణ, కృపానందం, కమల, మూర నరసయ్య, కమలాకర్ రావు, నారాయణరెడ్డి, కాశీనాథం, అడ్డగట్ల నారాయణ, మురళీధర్ రావు, లక్ష్మీనారాయణ మిత్రులు పారిపెల్లి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి పట్టణంలో అర్బన్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలలోని గృహజ్యోతి, 200 యూనిట్ల ఉచిత కరెంటు మహాలక్ష్మి, గ్యాస్ పథకముల ప్రారంభోత్సవంలో పాల్గొని పథకాలని ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని తెలిపారు భువనగిరి లేదా నల్లగొండ ఎంపీగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోటీలో ఉండాలని. సీఎం రేవంత్ రెడ్డి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధినేతను కోరినట్లు ఆయన తెలిపారు భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పోటీ చేస్తే రాష్ట్రం లోనే అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



## చెక్ బౌన్స్ కేసులో ఒంగోలు కోర్టుకి హాజరైన సినీ నిర్మాత బండ్ల గణేష్ ఒక్క సంవత్సరం జైలు శిక్ష 95 లక్షల జరిమానా విధించిన కోర్టు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్ పేరుతో చెక్కు ఇచ్చిన బండ్ల గణేష్ చెక్ బౌన్స్ కేసులో ఒంగోలు కోర్టుకి హాజరైన సినీ నిర్మాత బండ్ల గణేష్ఒక సంవత్సరం జైలు శిక్ష, 95 లక్షలు జరిమానా విధించిన సెకండ్ ఎఎంఎం కోర్టు.అప్పిలు చేసుకునేందుకు నెల రోజులు గడువు ఇచ్చిన కోర్టు.2019లో ముప్పాళ్ళ గ్రామానికి చెందిన జెట్టి వెంకటేశ్వర్లు వద్ద 95 లక్షలు తీసుకున్న బండ్ల గణేష్.పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్ పేరుతో చెక్కు ఇచ్చిన బండ్ల గణేష్.చెక్ బౌన్స్ కావడంతో విచారించి జైలు శిక్ష, జరిమానా విధించిన కోర్టు.



## విద్యార్థులుఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్

మిర్యాలగూడ, మార్చి 3:-()ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్ష మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 18న నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కేఎల్ఎన్ బాలికల జూనియర్ కళాశాలలో బహుమతులు అందజేశారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మూడవత్ రవి నాయక్ మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా పదో తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో ఉత్తమ ప్రజలు కనపరిచిన విద్యార్థులందరికీ విప్లవ జేజేలు తెలిపారు. ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ శాస్త్రీయ విద్యా విధానాల కోసం పోరాటాలను కొనసాగిస్తూ పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ లాంటి పరీక్షలను నిర్వహించడం అభినందనీయమన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులందరూ నిలవాలంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తేనే మిమ్ములను కన్న తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరుతాయన్నారు. భట్టి చదువులకు స్వస్తి చెప్పి పరీక్షలు అంటే ఎలాంటి ఒత్తిడి కి గురికాకుండా ఒక బాధ్యతతో పరీక్షలకు విద్యార్థులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా ఆరోగ్యంగా ఉండాలని పరీక్షలైపోయేంతవరకు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా ఉంచుకొని పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా అడుగులు వేయాలని భవిష్యత్తులో సాధించే విజయానికి ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ లో చూపిన ప్రతిభ తొలి మెట్టు అవుతుందన్నారు.కార్యక్రమంలో కెఎల్ఎన్ కాలేజ్ ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ కిరణ్, నరేందర్రెడ్డి,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కోరే రమేష్ రమావత్ లక్ష్మణ్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మూడవత్ జగన్, కుర్ర సైదా నాయక్, నుమణ్, అఖిల్, ప్రసన్న, నాగపుష్ప, రవినాయక్, వీరన్న, సంపత్ పాల్గొన్నారు



## ఓయూ లో ఆమరణ నిరాహార దీక్షను భగ్నం చేసిన పోలీసులు శాగంటి రాజేష్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 3.... ఈ మెగా డిఎస్ సి లో పిఈటి పోస్టులు పెంచాలని యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో స్పోర్ట్స్ చూడండి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష ఈరోజు ఉదయం 10 గంటలకు ప్రారంభించడం జరిగింది. దీనితో పర్మిషన్ లేదని టెంట్ కూడా వేసుకోకుండా పోలీసులు అడ్డుకున్నారు. అయినా కూడా వారు నిరాహార దీక్షను ఆపకుండా ఎర్రటి ఎండలో ప్రారంభించడం జరిగింది. ప్రారంభించిన మూడు గంటల తర్వాత పోలీసులు ఆమరణ నిరాహార దీక్షను భగ్నం చేసి మమ్ముల అరెస్టు చేయడం జరిగింది. అరెస్టు చేసినా కూడా పోలీస్ స్టేషన్ లోనే ఆమరణ నిరాహార దీక్షను కొనసాగించడం జరిగింది. ప్రతి క్రీడాకారునికి మరియు వ్యాయమ నిరుద్యోగులకు జరిగే అన్యాయాన్ని ఖండిస్తూ 1600 ఖాళీలు ఉన్నా కూడా 182 పోస్టులు తో నోటిఫికేషన్ ఇయ్యడం అన్నది నిరసిస్తూ స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శాంతియుతంగా చేసిన ఆమరణ నిరాహార దీక్షను భగ్నం చేయడం జరిగింది. స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి, పోలీస్ స్టేషన్ కు విచ్చేసి ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపి మాతో పాటు దీక్షను కొనసాగించడం జరిగింది రేపాక ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ఇది న్యాయమైన డిమాండ్ ప్రతి స్కూల్లో పిఈటి ఉండాలనేది ఖచ్చితమని లేనియెడల విద్యార్థులు క్రమశిక్షణ రహితంగా తయారవుతారని ఆటలకు విద్యార్థులు దూరమై శారీరకంగా మానసికంగా బలహీనపడి చిన్న చిన్న విషయాలకే ఎక్కువ ఎమోషన్ అయి తప్పుదోవలలో ఆలోచించి సూసైడ్ చేసుకోవడం జరుగుతుంద అని తెలియజేశారు. స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ ఫౌండర్ మరియు స్టేట్ ప్రెసిడెంట్ శాగంటి రాజేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుద్యోగులను పట్టించుకోని కారణంగానే నిరుద్యోగులంతా ఏకమై గద్దె దింపడం జరిగింది ప్రజా పాలనలో నిరుద్యోగుల బ్రతుకులు బాగుపడతాయని ఎంతో ఆశతో ఎదురు చూడడం జరిగిందని అభయ హస్తం మేనిఫెస్టో చూపించిన విధంగా 1600 పోస్టులు డీఎస్సీ లో వేయకుండా కేవలం 182 పోస్టులు వేసి నిరుద్యోగులను ఎంతో నిరాశపరిచిందన్నారు. ఇదే విషయమై గత రెండు నెలల నుంచి పదుల సంఖ్యలో మంత్రులను విద్యాశాఖ అధికారులను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ప్రజా దర్బార్ కు కూడా వందల సంఖ్యలో రెండు మూడు సార్లు క్రీడాకారులు మరియు నిరుద్యోగులు కలిసి వెళ్లి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అయినా సరే డీఎస్సీలో 182 పోస్టులు మాత్రమే వేయడం జరుగుతుంది. దీనిని నిరసిస్తూ పీఈటీ పోస్టులు పెంచాలి అని స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సత్యనారాయణ, సంఘీభావం తెలిపి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు.



## ఏ జే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 3యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన వట్టిపల్లి మల్లమ్మ కుమార్తె వివాహ వేడుకల్లో వారి కుటుంబ సభ్యులకి ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డిసహకారం తో10,000/వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ యువత ఏ జే ఆర్ టీం సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవ సమాహ్వాన ఆహ్వాన పత్రికను విడుదల చేసిన.. వెన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 03 చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 03,వార్డు లింగోజిగూడెంలోఉమామహేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవ సమాహ్వాన ఆహ్వాన పత్రికను మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా విడుదల జరిగినది.తనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఉచిత 200,యూనిట్ విద్యుత్ పథకాన్ని అమలు చేసిన విధానాన్ని కాలనీలోని ప్రజలకు వివరించడం జరిగినది. ప్రతి పేద కుటుంబానికి ఉచిత విద్యుత్ 200 యూనిట్ల వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే బిల్లు చెల్లిస్తుందని చెప్పి అన్నారు.ఈ కార్యక్రమంలో శివమహా దేవస్వామి దేవాలయం అధ్యక్షుడు బండమీది ఎల్లయ్య, కౌన్సిలర్ బండమీద మల్లేష్,మున్సిపల్ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, ఊదరి నరసింహ, కళ్లెం దయాకర్ రెడ్డి, ఎర్రగొనో లింగస్వామి, బండమీద వెంకటేశ్,బాతరాజు అంజయ్య, యదహయ్య, బోషి శంకర్, తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆత్మరక్షణ కోసం కరాటే తప్పనిసరి క్రీడలను ప్రోత్సహించిన కాకా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మందమర్రి మార్చి 3: వార్త మిర్రర్ ప్రతినిధి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆత్మరక్షణ విద్యను అభ్యసించాలని, ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. పట్టణంలోని సిఐఎస్ఎఫ్ బ్యారక్ లో ఆదివారం మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా) స్మారక 7వ సౌత్ ఇండియా లెవెల్ కరాటే పోటీల ప్రారంభానికి అయిన ముఖ్యఅతిథిగా హాజరై,జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటి ప్రపంచంలో విద్య తో పాటు క్రీడలు ఎంత అవసరమని తెలిపారు. ఈ పోటీలలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణకే సిసి కెమెరాలు మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి



మందమర్రి మార్చి 3: వార్త మిర్రర్ ప్రతినిధి సీసీ కెమెరాలతో నేరాలను ని యంత్రిం చవచ్చని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీస్ సిబ్బందితో సమానమని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి స్పష్టం చేశారు. పట్ట ణంలోని మేకల మండిలో రాజన్నల సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆరు సీసీ కెమెరాలను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలు, కాలనీల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి, గ్రామాల్లో విధిగా,స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గతంలో దొంగతనాల పరిశోధన కొంత ఇబ్బందికరంగా ఉండేదని,ప్రస్తుతం సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాల్లో చోరీలు తగ్గుముఖం పట్టాయన్నారు. సీసీ ఫుటేజీల ద్వారా దోషులను గుర్తించి, గంటల వ్యవధిలోనే పట్టుకోగలుగుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్,సహకర సంఘం సభ్యులు జక్కుల శంకర్, మొగిలి కనకయ్య,జక్కుల సమ్మయ్య లు పాల్గొన్నారు.

## అర్హత ఉండి జీరో బిల్లు రాని లబ్ధిదారులు విద్యుత్ శాఖ వారి విజ్ఞప్తి



ఆత్మకూరు(ఎం)ప్రజావాణి మార్చి 03 : అర్హత ఉండి జీరో బిల్లు రాని వారు అనుసరించాల్సినదిగా కోరిన భువనగిరి విద్యుత్ శాఖ డిఈ. (1)ఎంపిడిఓ ఆఫీసు లేదా మున్సిపల్ కార్యాలయాల్లో గృహ జ్యోతి కోసం దరఖాస్తు చేసుకోవాలి(2)తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యుత్ కనెక్షన్ నెంబర్లను దరఖాస్తుకు జతచేయవలెను.(3)నమోదు చేసిన పిదప రసీదును విద్యుత్ శాఖ ఏఈ లేదా ఈఆర్ఓ ఆఫీసులో ఇవ్వగలరు అని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి డిఈ దంతూరి మల్లీఖార్జున్ గౌడ్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

### 6 గ్యారంటీలను విస్తృతంగా ప్రచారం చేయాలి

### కేంద్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

### చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి





మందమర్రి మార్చి 3: వార్త మిర్రర్ ప్రతినిధి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపెల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు,నాయకులు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.పట్టణంలోని శ్రీ కృష్ణ గార్డెన్స్ లో ఆదివారం పట్టణ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి అయిన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.రానున్న రోజుల్లో పార్టీని పట్టణంలో గడపగడపకు తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ తప్పక అమలు చేస్తుందని ఇప్పటికే పలు గ్యారంటీలను అమలు చేస్తుందని తెలిపారు.గ్యారంటీల అమలును ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.అదేవిధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోయి, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే లక్ష్యంగా పనిచేస్తూ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలన్నారు.ఈ మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

### చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్





మందమర్రి మార్చి 3: వార్త మిర్రర్ ప్రతినిధి చిన్న పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా 0–5సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కోరారు. పట్టణంలోని పాత బస్టాండ్ లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,గతంలో ప్రపంచవ్యాప్తంగా పోలియో అంటువ్యాధిగా భావించి, ప్రజలందరూ భయపడే వారిని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న పల్స్ పోలియో వ్యాక్సిన్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం శాంతినగర్ ఏరియాలో గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్ లబ్దిదారులకు జీరో విద్యుత్ బిల్లును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరు గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వాధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## తాటుకోల్ గ్రామంలో పోలియో చుక్కలు వేసిన మాజీ సర్పంచ్

దేవరకొండ మార్చి 03 వార్త మిర్రర్ :ప్రతి చిన్నారికి పోలియో చుక్క వేయించి పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలని రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మహిళా అధ్యక్షురాలు, కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, భారత జొడో యాత్రి, టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ అన్నారు. దేవరకొండ మండలం తాటికోల్ గ్రామంలో ఆదివారం నాడు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో తాటికోల్ గ్రామ మాజీ సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ చిన్నపిల్లలకు పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఐదేళ్లలోపు బాలబాలికలకు పోలియో చుక్కలు వేయడం ద్వారా భవిష్యత్‌లో చిన్నారులను అంగవైకల్యం భారి నుంచి కాపాడవచ్చని ఆమె అన్నారు.. ప్రతి చిన్నారికి తప్పకుండా తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎరుకల అశోక్, పబ్బు వెంకటేష్, జూలూరు అంజయ్య పాల్గొన్నారు...

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి

మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి–రాంసింగ్ నాయక్

దేవరకొండ మార్చి 03 వార్త మిర్రర్ :ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి అని మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి–రాంసింగ్ నాయక్ అన్నారు. ఆదివారం నాడు దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పుట్టిన శిశువు నుంచి ఐదేండ్ల లోపు వారందరికీ పోలియో చుక్కలు వేయించాలని ఆమె సూచించారు.పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజంగా మారుద్దామని ఆమె అన్నారు.పోలియో మహమ్మారిని పూర్తి స్థాయిలో నివారించేందుకు ప్రభుత్వం పల్స్‌పోలియో కార్యక్రమం చేపడుతుందని ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వెంకట్, ఏఎన్ఎం విద్యావతి,అంగన్వాడీ టీచర్ కమలమ్మ, ఆశ కార్యకర్త ధనమ్మ, ఝాన్సీ,కలమ్మ తదితరులు పాల్గొన్నారు...



## అల్లిపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంబించిన బోగ శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 3రాయికల్ మండల్ అల్లీపూర్ గ్రామంలో శ్రీ వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్లిపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణిఈ కార్యక్రమంలో రాయికల్ తహసిల్దార్ అబ్దుల్ ఖయ్యూం, ఎస్సై అజయ్, ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్, మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, బాలె శేఖర్, బొజ్జ శ్రీనివాస్, అంగడి పరమేశ్వర్, రవి, రాజగోపాల్ శేఖర్, రాజలింగం, వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ యూత్ సభ్యులు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## లోక్ సభ బిజెపి మొదటి జాబితాలో బండి సంజయ్ కుమార్ కి ఎంపీ టికెట్ ప్రకటించడంతో మానకొండూర్ లో సంబరాలు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 3

బిజెపి జాతీయపార్టీ లోక్ సభ ఎన్నికల మొదటి జాబితాలో కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ ని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం రోజున మానకొండూర్ మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో బ్యాండ్ వాయిద్యాలతో, బిజెపి జెండాలతో ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.కార్యకర్తలు అందరూ ఉత్సాహంతో నృత్యాలు చేశారు.ఈసందర్భంగా లిబిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ కి మొదటి జాబితాలో ఎంపీ టికెట్ ప్రకటించడం ఆనందదాయకమని, కచ్చితంగా అత్యధిక మెజార్టీతో బండి సంజయ్ కుమార్ ని గెలిపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు అప్పాని తిరుపతి, మియాపురం లక్ష్మణాచారి, పూదరి రమణ గౌడ్, మొగిలి శ్రీనివాస్ మండల నాయకులు కంది రాజీ రెడ్డి, కత్తి ప్రభాకర్ గౌడ్, కంది రాజీ రెడ్డి, వుషకోయిల రమేష్, వ్యాట లక్ష్మారెడ్డి, వెల్మరెడ్డి రాజేందర్ రెడ్డి, కనుకుంట్ల ఆంజనేయులు, మీసా రమణయ్య, మార్కొండ రమేష్ పటేల్ ఆర్యన్ శ్రీహరి భాష బోయిన ప్రదీప్ యాదవ్, ఎదులాపురం అశ్వన్ తేజ, కోల శ్రీనివాస్, తాడూరు కిరణ్ రెడ్డి, మచ్చ రవీందర్, కాల్వ సాయి, గాదే రంజిత్ రెడ్డి, కనుకం నాగయ్య, చిట్యాల



లక్ష్మయ్య,నందగిరి బలరాం, కొంద్ర వరప్రసాద్,ఆరేపల్లి సునంద్,సింగిరెడ్డి రమణారెడ్డి, కొమ్ము అనిల్ యాదవ్, పొన్నాల మహేష్, జంగిల్ రాకేష్,ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లేక మేజర్ గ్రామపంచాయతీ అస్తవ్యస్తం

## వలిగొండ మేజర్ గ్రామపంచాయతీకి ఇంచార్జి కార్యదర్శి పాలన



వలిగొండ వార్త మిర్రర్ మార్చి 3యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ వలిగొండలో రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లేక ఇంచార్జి కార్యదర్శితో పాలన సాగిస్తున్న గ్రామపంచాయతీ వలిగొండ మేజర్ గ్రామపంచాయతీ వలిగొండ పరిధిలోని వివిధ పనులను అస్తవ్యస్తంగా ఇంచార్జి పాలనలో నడిపిస్తున్న రని ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి నల్లగొండ జిల్లా టెలికం బోర్డు మెంబర్ దంతూరి సత్తయ్య పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వలిగొండ మండలం జిల్లాలోని 37 గ్రామపంచాయతీలు గల పెద్ద మండలం అని అందునా వలిగొండ మేజర్ గ్రామపంచాయతీ కావడం మండలంలో వివిధ గ్రామాల నుంచి వచ్చి ఇళ్ల నిర్మాణాలు తదితర పనుల నిమిత్తం వలిగొండలో నివసిస్తూ ఉంటారు. ఈ మేజర్,గ్రామపంచాయతీకి గత రెండు సంవత్సరాలుగా ఇంచార్జి కార్యదర్శి తో పాలనను జిల్లా అధికారులు నడిపిస్తున్నరని ఆయన అన్నారు. వలిగొండ మేజర్,గ్రామపంచాయతీలో పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పట్టించుకోని అధికారులని ఆయన అన్నారు. వేసవికాలంలో నీటి ఎండడిఏర్పడుతుందని ఈ విషయంపై భువనగిరిశాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా వలిగొండ మేజర్ గ్రామపంచాయతీకి రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ని నియమించి మేజర్,గ్రామపంచాయతీలో గల పలు సమస్యలపై దృష్టి సారించి నీటి ఎండడినివారించగలరని ఆయన అన్నారు. వలిగొండ మేజర్ గ్రామపంచాయతీలో వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి ఇక్కడ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఈ ఇళ్ల నిర్మాణాల అనుమతిలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని ఈ అవకతవకలను అరికట్టాలంటే మేజర్ గ్రామపంచాయతీ అయిన వలిగొండకు రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ను నియమించాలని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సొంత గ్రామమైన వలిగొండ మేజర్ గ్రామపంచాయతీకి రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నియమించి వలిగొండ గ్రామ పంచాయతీలో అవకతవకలు జరగకుండా పాలనను సజావుగా నడిపించే విధంగా చూడాలని ఆయన కోరారు.



# చందంపేట మండల కేంద్రంలో పోలియో చుక్కలు వేసిన ఎంపీపీ పార్వతి చందు నాయక్

చందంపేట మార్చి 03 వార్త మిర్రర్::ఐదు సంవత్సరాల లోపు పిల్లలు పోలియో వ్యాధి దారిన పడకుండా ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలని చందంపేట ఎంపీపీ పార్వతి చందు నాయక్ అన్నారు.. ఆదివారం నాడు చందంపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసినపల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పల్స్ పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోలియో వ్యాధి బారినపడిన పిల్లలకు అంగవైకల్యం సంభవిస్తుందని అందువల్ల అంగవైకల్యం బారిన పడకుండా పిల్లలను రక్షించుకునేందుకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆమె అన్నారు. ఐదు సంవత్సరాలలోపు చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చందంపేట కోఆప్షన్ సభ్యులు ఎండి సాధిక్, ఎండి కరీం, ఎడ్ల రాములు, గోపికృష్ణ,చంటి, కృష్ణయ్య, జోషి, సైదులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన దయా హృదయులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 03 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన గట్టు చందు తండ్రి నర్సింహా (23) వృత్తి రిత్యా ట్రాక్టర్ డ్రైవర్ మృతుడికి భార్య కుమార్తె (2). తేదీ 29/02/2024 సాయంత్రం ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ పల్టీ కొట్టి మరణించడం అందరికీ తెలిసిందే మృతుడి కుటుంబ పరిస్థితి తెలుసుకొని వారిని పరామర్శించి తుమ్మల మురళీధర్ రెడ్డి బీజేపీ రాష్ట్ర నాయకులు రూ..5000 లు, ఎలగందుల మల్లయ్య ( సూర్య వాటర్ ఫిల్టర్ )రూ .. 5000 సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.



# పోలియో చుక్కలు వెయిద్దాం.పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం

## నిండు జీవితానికి రెండు చుక్కలు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 3ల

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో పోలియో దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రంలో ఆదివారం రోజున పోలియో చుక్కలను బెజ్జంకి మండల ఎంపిపి నిర్మల,లక్ష్మన్, జడ్పీటీసీ కనగండ్ల కవిత,వైద్యాధికారి వినోద్ బాబ్జి తో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ 0.5సంవత్సరాల నిండిన ప్రతి చిన్నారులకు రెండు చుక్కలు వేయించి పోలియో పై విజయం సాధించండి,మన బిడ్డల్ని అంగవైకల్యాన్ని ఎదురుకొనే ఏకైకా మార్గం పోలియో చుక్కలు అని అన్నారు. పోలియోను అంతం చేయడానికి మనమందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మల్లేశం,ఏ ఎన్ ఎం,ఆశాలు,అంగన్వాడీ లు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ లో మార్చి 15 నుండి ఒక్క పూట బడులు

నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి.తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మార్చి ప్రారంభం నుంచి ఉష్ణోగ్రతలు పెరుగుతూనే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు దాదాపు 4 డిగ్రీల మేర పెరిగినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.వేసవి ప్రారంభానికి ముందు రాష్ట్రంలో 32 నుంచి 37 డిగ్రీల మధ్య పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ తరుణంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పగటిపూట ఎండలు తీవ్రంగా ఉండడంతో తెలంగాణలో హాఫ్ డే స్కూళ్లను నడపాలని రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయించింది. మార్చి 15 నుంచి రాష్ట్రంలోని పాఠశాలల్లో ఒక్క పూట తరగతులు నిర్వహించాలని చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేట్ పాఠశాలల్లో ఏప్రిల్ 23 వరకు ఒక పూట భోజనం పెట్టాలని ఆదేశించింది.ఈ నేపథ్యంలో పాఠశాలలు ఉదయం 8 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతాయి. మధ్యాహ్నం 12.30 గంటలకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనానని అందించనున్నారు. అయితే 10వ తరగతి కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో మధ్యాహ్నం నుంచి తరగతులు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. ఈ పాఠశాలల్లో ముందుగా మధ్యాహ్న భోజనం అందించి ఆ తర్వాత తరగతులు కొనసాగుతాయి. 10వ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత యథావిధిగా ఉదయం తరగతులు నిర్వహిస్తామని రాష్ట్ర విద్యాశాఖ తెలిపింది. విద్యార్థుల పరీక్షల అనంతరం వేసవి సెలవులపై ప్రకటన చేస్తామని విద్యాశాఖ తెలిపింది.



# పల్స్ పోలియో చుక్కలు వేసిన సామాజిక వేత్త మంచన మల్లేశం

ఆలేరు వార్త మిర్రర్ మార్చి 03:యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణంలో ఆదివారం ప్రభుత్వం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆలేరు పట్టణానికి చెందిన సామాజిక వేత్త 1995-96 సంవత్సరం నుండి పల్స్ పోలియో కార్యక్రమంలో వాలంటీర్ గా పనిచేస్తున్న మంచన. మల్లేశం కొలనుపాక రోడ్ లోని ఆలేరు పాత మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆర్ అండ్ బి కార్యాలయంలో 0-5సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో నివారణ చుక్కలు వేశారు. పుట్టిన ప్రతీ బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వయసు వరకు ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయడం వల్ల పిల్లల శరీరంలో పోలియోవ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే ఈ ప్రత్యేక పల్స్ పోలియో కార్యక్రమంలో పల్స్ పోలియో నివారణ చుక్కలు వేయడం వల్ల శరీరంలో వ్యాధినివారణ సామర్థ్యం పెరుగుతందని,ఈ పోలియో చుక్కలు పోలియో వ్యాధిని నివారిస్తుందన్నారు. పోలియో వ్యాధి మహమ్మరి వల్ల అనేక కుటుంబాలలో అనేకమంది అంగవైఖ్యలనికి గురికావడం జరుగుతుందని ఈ సందర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ మున్సిపల్ చైర్మన్ వస్పరి. శంకరయ్య, ఆలేరు 1వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ చింతల ఫణి. సునీతా శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎన్ ఎం కే. సత్యవతి, ఆశావర్కర్ గిరి. మాదవి, సోమిశెట్టి హేమలత తదితరులు పాల్గొన్నారు. రూట్ సూపర్ వైజర్ పెద్ద లక్ష్మి పోలియో కేంద్రాలను సందర్శించి వారి కోసం పని తీరును పరిశీలించి సంతృప్తి ని వ్యక్తంచేశారు.



# క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ,మార్చ్ :-3 (వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గం లోని దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా గ్రామస్థులు, యువకులు ఎన్నో ఏళ్లుగా యువకులు, విద్యార్థులు ఆటల కోసం వాడపల్లికి గ్రౌండ్ కోసం ఎదురుచూస్తున్న ప్రజల కోసం ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఊరికి గ్రౌండ్ నీ ఏర్పాటు చేసినందుకు వారికి సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, రవి నాయకులు పాల్గొని ఈ సందర్భంగా గ్రామంలోని క్రీడాకారులు, యువకుల ప్రతిభను గుర్తించేందుకు వారిని ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నమెంట్ పోటీలు ఏర్పాటు చేయడం చాలా అభినందనీయం అన్నారు.. విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల మేనిఫెస్టో డోర్ టు డోర్ కరపత్రాలు ఆవిష్కరించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రూపొందించిన పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో..డోర్ టూ డోర్ కరపత్రాలు అవిస్కరించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్. పార్లమెంట్ ఇంఛార్జి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్. నియోజకవర్గ అధ్యక్షుడు అవేజ్ చిస్తి. జిల్లా ప్రధాన కార్యదర్శి చేగురి బాలు సోషల్ మీడియా కార్యదర్శి నితిన్ కుమార్ సూపర్ శ్రీ కోఆర్డినేటర్ శ్రీలత ,సాయి తదితరులు ఉన్నారు.



# సాయిసన్నిధి లో విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిబిరం

వార్తమిర్రర్, చింతపల్లి మార్చి 03చింతపల్లి మండల కేంద్రం లోని సాయిబాబా గుడి ఆవరణలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ యాజమాన్యం సహకారంతో ఆదివారం రోజున ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సాయి సన్నిధిలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ మంచికంటి ధనంజయ ప్రారంభించడం జరిగింది.మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేయడం జరిగింది. కంటి సమస్యలు ఉన్నవారికి కళ్ళజోళ్లను ఉచితంగా ఇవ్వడం తో పాటు కంటి సమస్యలు ఉన్నవారికి ఆపరేషన్లకు సంబంధించిన వివరాలను తెలియజేయడం జరిగింది. ఈ శిబిరానికి సుమారు 450 మంది హాజరై వైద్యం చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో సాయిబాబా గుడి ట్రస్ట్ చైర్మన్ మంచికంటి ధనంజయ, ట్రస్ట్ సభ్యులు ఊరే కృష్ణయ్య, కుంభం పుల్లారెడ్డి, కొమిరిశెట్టి వెంకటయ్య, తడకమళ్ల శీను, సముద్రాల నగేష్, ఆలయ సిబ్బంది తదితరులు వైద్య శిబిరంలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయడం జరిగింది.




# పార్లమెంటు ఎన్నికల కోసం కాంగ్రెసు పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో డోర్ టూ డోర్ కరపత్రాల అవిష్కరణ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 03 :యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రూపొందించిన పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో..డోర్ టూ డోర్ కరపత్రాలు అవిస్కరించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్. పార్లమెంట్ ఇంఛార్జి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్, జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ , నియోజకవర్గ అధ్యక్షుడు అవేజ్ చిస్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి చేగురి బాలు, సోషల్ మీడియా కార్యదర్శి నితిన్ కుమార్ ,సూపర్ శ్రీ కోఆర్డినేటర్ శ్రీలత ,సాయి తదితరులు ఉన్నారు.




# గృహ జ్యోతి పథకంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేసిన సీఎం రెవంత్ రెడ్డికి ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి పాలాభిషేకం

## రాయిపల్లి కాంగ్రెసు పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 03 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయిపల్లి గ్రామ పంచాయతీ నందు ఆదివారం రోజున గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి రాయిపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్, మాజీ సర్పంచులు జెట్ట శ్రీశైలం, జెట్ట ధనుంజయ్య, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పరకాల అంజయ్య గౌడ్, ముద్దసాని అంజయ్య గౌడ్,యూత్ నాయకులు జెట్ట రవి, నవీన్, సత్యనారాయణ, విట్టల్, శ్రీశైలం, రవి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది



# ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక మందకృష్ణ మాదిగ యాదాద్రి భువనగిరి 6వ తారీకు రాక

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 03

ఎమ్మార్పీఎస్ పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం మర్చి6వ తెదీనా యాదాద్రి భువనగిరి కేంద్రంలో మద్ది నర్సిహ రెడ్డి గార్డేన్ లో సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని కోరుతున్నాము.ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ. ఓక ప్రకటనలో తెల్పరు. 30 సంవత్సరాల ఉద్యమం కాలంలో మందకృష్ణ మాదిగ పట్టుదలతో ఏంతో మంది అమరుల త్యాగం తో అంతీమ దశకు చేరుకున్న వర్గీకరణ ఉద్యమం లో యావత్ మాదిగ జాతి మొత్తం పాల్గొనాలని పిలునిచ్చారు.